క్లుప్తంగా

కలుషిత తాగునీటి సమస్యను పరిష్కరించండి

మోతీనగర్: అవంతినగర్ తోటకాలనీలో వారం రోజులుగా కలుషిత తాగునీరు సరఫరా అవుతోందని అసోసియేషన్ నాయకులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఆదివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో వాటర్ వర్క్స్ అధికారుల దృష్టికి తీసెకెళ్లగా సమస్యను పరిష్కరించారని, అయితే తిరిగి సమస్య పునరావృతం అవుతుందన్నారు. తాగునీరు, డ్రైనేజీ లైన్లు పక్క పక్కనే ఉండడంతో ఈ పరిస్థితి నెలకొంటుందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా సమస్యను శాశ్వతంగా పరిష్కరించేలా అధికారులను ఆదేశించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు.

రేణుక ఎల్లమ్మ బోనాల జాతర



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం, కార్పొరేటర్ శిరీష

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని మూసాపేట దోభీ ఘాట్‌లో రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రేణుక ఎల్లమ్మ బోనాల జాతర నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబూరావు, మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్‌లు పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. ప్రజలు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

'భట్రాజులు అన్ని రంగాల్లో రాణించాలి'

ఆల్విన్‌కాలనీ: బొల్లేపల్లి సీతారామరాజు ఆధ్వర్యంలో భట్రాజు కులస్థుల సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ సీనియర్ నాయకుడు రవికుమార్ యాదవ్ హాజరై మాట్లాడుతూ.. భట్రాజులు అన్ని రంగాల్లో రాణించాలని, వారు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని సూచించారు. భట్రాజులకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యాసబట్టు వెంకటరమణ, బిరుదరాజు రామరాజు, గోవిందరాజు, నరహరిరాజు, నారాయణరాజు, సాయిరాజు తదితరులు పాల్గొన్నారు.

జెన్ నెక్ట్స్ పాఠశాల వార్షికోత్సవం


సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థులు

మోతీనగర్: విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా బేగం అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని చంద్రాగార్డెన్స్‌లో జెన్ నెక్ట్స్ స్కూల్ 5వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్పొరేటర్ సబిహా బేగం మాట్లాడుతూ.. అనతి కాలంలోనే పాఠశాల అభివృద్ధి చెందడం సంతోషించదగిన విషయమన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బి.శ్రీలత, సీఈఓ బి.జితేంద్ర, మేనేజింగ్ డైరెక్టర్ సీహెచ్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన 'అక్విలా 2కే23'


కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలోని సెయింట్ పీటర్స్ ఇంజినీరింగ్ కళాశాలలో అక్విలా 2కే23 పేరిట నిర్వహించిన అన్యువల్ డే అందరిని అలరించింది. కార్యక్రమంలో టీసీఎస్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ బాలప్రసాద్, కాష్ మేనేజింగ్ డైరెక్టర్ గుమిడేళ్ల శ్రీధర్‌లు పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు 5జీ టెక్నాలజీ పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతీ విద్యార్థి సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌గా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కళాశాల కార్యదర్శి టీవీ రెడ్డి, చైర్మన్ బాలారెడ్డి, డైరెక్టర్ సరోజారెడ్డి, అనురాగ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మార్చి 3 నుంచి కార్యకర్తలు, బూత్ స్థాయి కన్వీనర్లతో ప్రతి డివిజన్‌లో సమీక్ష సమావేశాలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో వేల కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. దశాబ్దాలుగా పరిష్కారం కాని సమస్యలు 9 ఏళ్లలో పరిష్కరించామన్నారు. మంత్రి కేటీఆర్ వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వారికి సూచించారు.

నిత్యం వ్యాయామం చేయాలి..

మోతీనగర్: వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. ఆదివారం సర్దార్ నగర్ ప్రధాన రోడ్డులో ఏర్పాటు చేసిన ఫిట్‌నెస్ కేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ సబిహాబేగంతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం యోగా, వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ప్రభుత్వం ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తుందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిమ్ నిర్వాహకులు జహంగీర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, మహ్మద్ హమీద్, నాయకులు తిమ్మారెడ్డి, మహమ్మద్ రఫీ, రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేర పరిశోధనలో సీసీ కెమెరాలు కీలకం


సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటాపాపయ్యనగర్ కాలనీలో అసోసియేషన్ ఆధ్వర్యంలో 3లక్షల 63 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన 24 సీసీ కెమెరాలను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాల ఏర్పాటుకు కాలనీవాసులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, నేర శోధన, నేర నివారణకు ఎంతగానో తోడ్పడతాయన్నారు. అన్ని కాలనీల్లో స్థానికులు ముందుకువచ్చి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.

కార్యక్రమంలో సమ్మారెడ్డి, అనిల్‌రెడ్డి, జిల్లా గణేష్, దొడ్ల రామకృష్ణగౌడ్, కాశీనాథ్‌యాదవ్, శివరాజుగౌడ్, వాసుదేవరావు, పోశెట్టిగౌడ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొనసాగుతున్న కల్యాణ ఉత్సవాలు


పల్లకిలో ఊరేగుతున్న రామలింగేశ్వరుడు

మేడ్చల్: మేడ్చల్ దాక్షాయని సమేత శ్రీరామలింగేశ్వర స్వామి కల్యాణోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజైన ఆదివారం స్వామి వారిని అశ్వవాహనంపై పట్టణ ప్రధాన వీధుల్లో ఊరేగించారు. శనివారం రాత్రి భృంగీశ్వర సేవ నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ రకాల విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించి సాయంత్రం వివిధ రకాల వాహన సేవలను నిర్వహిస్తున్నారు.

ఆర్టీసీ కాలనీలో ఘనంగా బోనాలు

మేడ్చల్: పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో కట్టమైసమ్మ ఆలయం నూతనంగా నిర్మించి అమ్మవారిని ప్రతిష్ఠించిన సందర్భంగా కాలనీ వాసులు ఆదివారం బోనాల పండగను ఘనంగా జరుపుకున్నారు. ప్రతిష్ఠ ఉత్సవాలు ముగియడంతో ఆదివారం భక్తిశ్రద్ధలతో బోనాలను ఇళ్లల్లో తయారు చేసుకుని ఊరేగింపుగా వెళ్లి ఆలయంలో అమ్మవారికి సమర్పించారు. దీంతో భక్తులతో నూతన ఆలయ ప్రాంగణం రద్దీగా కనిపించింది.


అమ్మవారికి బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు

మెరుగైన పాలన అందించేందుకు కృషి


మేయర్ నీలారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

నిజాంపేట్: ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కృషి చేస్తున్నామని నిజాంపేట్ మేయర్ కొలన్ నీలారెడ్డి అన్నారు. ఆదివారం నిజాంపేట్ కార్పొరేషన్ 12వ డివిజన్‌కు చెందిన బాలాజీ హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మేయర్‌ను కలిసి తమ ప్రాంతంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. స్పందించిన మేయర్ మాట్లాడుతూ.. కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా పని చేస్తున్నామని, అధికారులతో బాలాజీ హిల్స్‌లో పర్యటించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అసోసియేషన్ సభ్యులు చిరంజీవి, రమేష్, సునీల్‌చౌదరి, విజయ్‌కుమార్, సురేష్‌బాబు, శివప్రసాద్, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'మేడ్చల్ అభివృద్ధి శిలాఫలకాలకే పరిమితం'


కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న మాధవి


కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న ప్రదీప్‌కుమార్

మేడ్చల్‌రూరల్: సీఎం కేసీఆర్ ఫాంహౌస్, ప్రగతిభవన్‌లకు పరిమితమైతే.. మంత్రి మల్లారెడ్డి కేవలం శిలాఫలకాలకే పరిమితం అయ్యాడని, నియోజకవర్గంలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాధవి విమర్శించారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి లక్ష్మీనగర్‌లో 'ప్రజా గోస-బీజేపీ భరోసా' కార్నర్ మీటింగ్ నిర్వహించారు. సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. ఉప ఎన్నికలు వస్తేనే నియోజకవర్గాలు అభివృద్ధి జరుగుతున్నాయని, స్థానిక ఎమ్మెల్యే అయిన మంత్రి మల్లారెడ్డి రాజీనామా చేసేలా ఒత్తిడి తేవాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశా రు. అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్, కౌన్సిలర్లు అమరం సరస్వతి, హంసరాణి, నాయకులు కృష్ణాగౌడ్, మహేశ్, అనిల్, అర్జున్, నాగరాజు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

గోధుమకుంట గ్రామంలో...

కీసర: రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడంతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే బీజేపీ ఆధ్వర్యంలో 'ప్రజాగోస-బీజేపీ భరోసా' స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లను నిర్వహించడం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. గోధుమకుంట గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్ట్రీట్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జి కోల బాల్‌రాజ్, జిల్లాల తిరుమల్‌రెడ్డి, దేశం మల్లేష్‌గౌడ్, వంగేటి బాపిరెడ్డి, కొలిచెలిమి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధిఖీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా బస్వరాజ్

గచ్చిబౌలి: కొండాపూర్ డివిజన్ పరిధిలోని సిద్ధిఖీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రెండో సారి కె.బస్వరాజ్ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికలలో 608 ఓట్లు పోల్ కాగా 208 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా ఎం.గణేష్, కోశాధికారిగా ఎస్.రాము ఎన్నికయ్యారు. బస్తీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని బస్వరాజ్ పేర్కొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

కుత్బుల్లాపూర్: ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరతసింహారెడ్డి అన్నారు. ఆదివారం జీడిమెట్ల డివిజన్ శివారెడ్డినగర్‌లో జరుగుతున్న నాలా బ్రిడ్జి పనులను ఆయన కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. అనంతరం కాలనీలో పర్యటించి స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చంద్రయ్య, కనిగిరి, సుబ్బారావు, పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రశాంతత లభిస్తుంది

పటాన్‌చెరు టౌన్: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం భానూర్‌లోని శివాలయంలో జరిగిన శివపార్వతుల కల్యాణానికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు నీలం మధును ఘనంగా సన్మానించారు. కుమ్మరి శివ, సాగర్, సతీష్, నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్‌లో దూకి వ్యక్తి ఆత్మహత్య

నాగార్జునసాగర్: సాగర్ జలాశయంలో దూకి నగరానికి చెందిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలస్యంగా ఆదివారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కూకట్‌పల్లికి చెందిన కోటేశ్వర్‌రావు(45) ఓ ప్రైవేట్ ఏజెన్సీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో 24వ తేదీన సాగర్ జలాశయంలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆదివారం రాత్రి జలాశయంలోని పాత ఫిల్టర్‌హౌస్ సమీపంలో మత్స్యకారులకు మృతదేహం కనిపించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అతడి బెల్ట్‌పై ఉన్న సింబల్ ఆధారంగా సెక్యూరిటీ ఏజెన్సీకి ఫోన్ చేయడంతో వారు వివరాలు చెప్పినట్లు ఎస్ఐ రాంబాబు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

శేరిలింగంపల్లి: విద్యుత్ మరమ్మతుల కారణంగా గచ్చిబౌలి సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తారానగర్ జి.ఉమారాణి తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని సుదర్శన్‌నగర్, డోయన్స్ కాలనీ, ఆలిండ్ కాలనీ, బాపూనగర్, నేతాజీనగర్, గుల్‌మొహర్‌పార్కు కాలనీ, డాక్టర్స్ కాలనీ, నల్లగండ్ల అపర్ణ అపార్టుమెంట్స్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

గచ్చిబౌలి: మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కొండాపూర్ ఎఈ రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓయూ కాలనీ, గోల్డెన్ తులీప్, జేవీజీ హిల్స్, కాంతివనం, మారుతినగర్, ప్రభుపాద టౌన్‌షిప్, మసీద్‌బండ, కొత్తగూడ విలేజ్, ఆర్‌వి నిరం, ఎస్‌వీసీ అపార్ట్‌మెంట్, కల్లుకాంపౌండ్, శ్రీరాంనగర్ బి.సీ బ్లాక్, వాసెల్ల విల్లాస్, గతమీ ఎన్‌క్లేవ్, కళాజ్యోతి తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

ముగిసిన మెగా జాబ్ ఫెయిర్

- వేల సంఖ్యలో తరలివచ్చిన నిరుద్యోగులు
- సుమారు పది వేల మందికి ఉద్యోగాలు


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులు


జాబ్ మేళాకు తరలివచ్చిన నిరుద్యోగులు

కేపీహెచ్‌బీకాలనీ: జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం హైదరాబాద్‌లోని యూనివర్శిటీ ఇండస్ట్రియల్ ఇంటరాక్షన్ సెంటర్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన మెగా జాబ్ ఫెయిర్ ఆదివారంతో ముగిసింది. మొదటి రోజు 80వేలు, రెండవ రోజు 70వేల మంది నిరుద్యోగులు జాబ్ ఫెయిర్‌కు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించిన జాబ్ ఫెయిర్‌లో వివిధ రంగాలకు చెందిన సుమారు 268 సంస్థల ప్రతినిధులు పాల్గొని నిరుద్యోగుల ఉపాధి అవకాశాలు కల్పించారు. సుమారు పదివేల మందికి ఉద్యోగాలు ఇవ్వగా, మరో 15వేల మందికి ఆయా సంస్థలలో నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సూచించారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించడం పట్ల యూనివర్శిటీ వీసీ ప్రొఫెసర్ కట్టా నర్సింహారెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని జాబ్ ఫెయిర్‌లు నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని యూనివర్శిటీ ఇండస్ట్రియల్ ఇంటరాక్షన్ సెంటర్ అధికారులకు సూచించారు.

కూకట్‌పల్లిలో బీజేపీ జెండా ఎగరేస్తాం


మాట్లాడుతున్న కార్పొరేటర్ మహేందర్

మోతీనగర్: బబ్బుగూడలో శక్తి కేంద్రం ఇన్‌చార్జి ఎర్రస్వామి ఆధ్వర్యంలో ప్రజా గోస-బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశం శనివారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట డివిజన్ కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ పాల్గొని పార్టీలో చేరిన యువకులకు బీజేపీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పతనం మూసాపేట డివిజన్ నుంచే మొదలైందన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలోనూ బీజేపీ జెండా ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో శ్రీధర్‌గౌడ్, లింగ కిరణ్, సురేందర్, లాలయ్యగౌడ్, వేణుగోపాల్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అల్లాపూర్ డివిజన్‌లో..

మోతీనగర్: అర్బన్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు పులిగొల్ల శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం అల్లాపూర్ డివిజన్ తులసినగర్, వివేకానందనగర్‌లలో శక్తి కేంద్రం కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, మైనార్టీ అధ్యక్షుడు షాజహాన్ హాజరయ్యారు.

పర్యావరణంలో మార్పులతోనే అనేక వ్యాధులు


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

శేరిలింగంపల్లి: మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పుల వల్ల అనేక వ్యాధులకు ప్రజలు గురవుతున్నారని వైద్యులు స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి డివిజన్ హుడా ట్రేడ్ సెంటర్‌లోని సీతారామంజనేయ దేవాలయం ఆవరణలో సిటిజన్ ఆస్పత్రి, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ ఫిజీషియన్ డాక్టర్ రాహుల్, డెంటల్ డాక్టర్ షబ్బీర్, ఈఎన్‌టీ డాక్టర్ అంజద్, నేత్రవైద్యులు డాక్టర్ వైదేహి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం కావున కొన్ని జాగ్రత్తలు తీసుకున్నచో మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయాయం, మెడిటేషన్, యోగ, ధ్యానం, నడక మొదలైనవి కనీసం 40 నిమిషాల పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ టి రామస్వామియాదవ్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శ్రీరామచంద్రమూర్తి,శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా


కార్పొరేటర్ వీరేందర్‌రెడ్డిని సత్కరిస్తున్న కాలనీవాసులు

నిజాంపేట్: ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని నిజాంపేట్ కార్పొరేషన్ 18వ డివిజన్ కార్పొరేటర్ కొలన్ వీరేందర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌కు చెందిన ఏఎస్ఆర్ బృందావన్ కాలనీ వాసులు ఆదివారం కార్పొరేటర్‌ను కలిసి కాలనీలో చేపట్టిన అభివృద్ధి పనులకు గాను ఆయనను శాలువ కప్పి సత్కరించారు. అనంతరం వీరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులు వెచ్చించామని, రాబోయే రోజుల్లో ప్రజల అవసరాల మేరకు మరిన్ని పనులు చేపడతామన్నారు.

ప్రతి కాలనీని మోడల్ కాలనీగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కృష్ణారావు, వెంకటేశ్వర రావు, చందురెడ్డి, సుబ్బరాజు, రాజశేఖర్, సురేష్ రాజు, కూన రమేష్, వెంకటేశ్వరరావు, సురేష్, శ్రీనివాసులు, రమేష్, నాగరాజు, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



'బీఆర్ఎస్ నేతలు ప్రజలను మభ్యపెడుతున్నారు'


పార్టీలో చేరినవారితో రవికుమార్‌యాదవ్

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని మాధవరం కాలనీకి చెందిన పలువురు కార్యకర్తలు ఆదివారం బీజేపీలో చేరారు. గోపాల్‌రావు, రేణుక ఆధ్వర్యంలో సుమారు 300 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు రవికుమార్‌యాదవ్ పాల్గొని వారికి కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికార పార్టీ నాయకుల అరాచకాలు ఎక్కువయ్యాయని, ప్రజలు వారికి సరైన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని విమర్శించారు. పార్టీలో చేరినవారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌రావు, భూపాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, పర్వతాలుయాదవ్, సుదర్శన్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, శ్రీహరియాదవ్, రాజిరెడ్డి, గోవర్ధన్ చారి, భాస్కర్‌రెడ్డి, బాలుయాదవ్, నరేష్, శ్రీకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.